



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 06 డిసెంబర్ 2021




# దెయ్యాలకే పిచ్చి పట్టేలా వైసీపీ పాలన

* మ్యాగ్జిమమ్ కరప్షన్.. మినిమమ్ సీఎం
* వైసీపీ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి
* రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానం.. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్నాం
* ప్రతి గింజ కొనుగోలు చేస్తామన్న ముఖ్యమంత్రి ఏమయ్యారు?
* పంట నష్టపోయిన రైతులపై పగ సాధిస్తారా?
* పార్టీ రంగులు పులమడానికే రైతు భరోసా కేంద్రాలు
* కరోనా కష్టాల్లో ఉన్న ప్రజల్ని వన్ టైమ్ సెటిల్మెంట్ అని వేధిస్తున్నారు
* వన్ టైమ్ సెటిల్మెంట్ గురించి మాట్లాడితే అరెస్టు చేస్తారంట... ఇక్కడ ఆ విషయమే మాట్లాడుతున్నాం
* చెరుకుపల్లి జనసేన ప్రజా సభలో శ్రీ నాదెండ్ల మనోహర్



వైసీపీ ప్రభుత్వ పాలన చూస్తే దెయ్యానికే పిచ్చి పట్టేలా ఉందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. ఈ పరిపాలన మ్యాగ్జిమమ్ కరప్షన్.. మినిమమ్ సీఎం అనే విధంగా ఉందన్నారు. పైశాచికత్వంతో కూడిన పాలన.. జమిందారీ వ్యవస్థ లాంటి నాయకత్వం.. ఎక్కడికి పోయినా లంచాలు.. ఈ దుర్మార్గపు పాలన తీరుతో అన్ని వర్గాల ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల కోసం ఈ సభ ఏర్పాటు చేశామని, రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు. గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గంలోని చెరుకుపల్లిలో ఏర్పాటు చేసిన జనసేన ప్రజా సభలో పాల్గొన్నారు. పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభను ఉద్దేశించి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మత్స్యకారులను ఈ పాలకులు ఏ విధంగా వేధిస్తున్నారో అందరికీ తెలుసు. 217 జీవోతో మత్స్యకారుల జీవనాన్ని దెబ్బ తీసే నిర్ణయం తీసుకున్నారు. వాన్ పిక్ పేరు చెప్పి ఈ ప్రాంతంలో 15 వేల ఎకరాలు దోచేశారు. ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదు. రాష్ట్రంలో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. బీటెక్ చదువుకున్న మత్స్యకార యువకులు మార్కెట్లో చేపలు అమ్ముకుంటున్న పరిస్థితి. మత్స్యకారుల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన గంగవరం పోర్టులో వాటాలను ఈ ప్రభుత్వం స్వార్థం కోసం అమ్మేసుకున్నారు. రూ. 600 కోట్లకు 10 శాతం వాటా అమ్మేశారు. మత్స్య కారుల అభివృద్ధికి వినియోగించాల్సిన ఆ నిధులను దుర్వినియోగం చేసి ఇతర పథకాలకు మళ్లించుకున్నారు. మత్స్యకారుల సంక్షేమం కోసం జనసేన పార్టీ పక్షాన శ్రీ పవన్ కళ్యాణ్ గారు మత్స్యకార వికాస విభాగాన్ని ఏర్పాటు చేశారు. చేనేతల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. జాతి కోసం కష్టపడిన వర్గాలు ఇవి. క్షేత్ర స్థాయి నుంచి బయటకు వస్తున్న ఆ వర్గాల కోసం మనమంతా నిజాయతీగా పని చేయాలి.

### * ఎన్ని లక్షల కోట్లు దోచుకొంటే వైసీపీ ధన దాహం తీరుతుంది?

రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ ఇసుక కొరత సృష్టించి ప్రజలను అడ్డంగా దోచుకునే కార్యక్రమానికి అధికారంలోకి రాగానే తెరతీసింది. ఆనాడు ప్రభుత్వ విధానాల కారణంగా ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలబడింది శ్రీ పవన్ కళ్యాణ్ గారే. విశాఖలో వారి కోసం భారీ కవాతు నిర్వహించి పోరాటం చేశారు. గతంలో రూ.2 వేలకు వచ్చిన ట్రక్కు ఇసుక ఇప్పుడు రూ.50 వేలు దాటి పోయింది. తమకు నచ్చిన ప్రవేటు సంస్థకు ఇసుక తవ్వకాలు అప్పగించి ఇష్టారాజ్యంగా అమ్ముకుంటుంటే సామాన్యులు ఇళ్లు ఎలా కట్టుకోగలరు. మొన్న కోనసీమ ప్రాంతంలో పర్యటిస్తే ట్రక్కు ఇసుక రూ.70 వేలకు అమ్ముతున్నట్టు ప్రజలు చెబుతున్నారు. ఈ పరిపాలనను తిప్పికొడదాం. ప్రభుత్వం ఉచిత ఇసుక ఇవ్వాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేద్దాం. పేద ప్రజల గృహ నిర్మాణానికి ఇసుక ఉచితంగా ఇవ్వాలని ఈ వేదిక మీద నుంచి డిమాండ్ చేస్తున్నాం. జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి, ప్రతి పంచాయతీ కార్యాలయానికి, ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుక ఉచితంగా ఇస్తుంది. గతంలో ఉన్న వనరులన్నీ దోచుకున్నారు. ఇంకా ఎన్ని లక్షల కోట్లు దోచుకుంటే వైసీపీ వాళ్ళ ధనదాహం తీరుతుంది?

### * ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఏమైపోయాయి

ఈ ముఖ్యమంత్రి గారికి సమాజం కోసం స్పందించే హృదయం లేదు. ఎన్నికల ముందు దళిత, గిరిజనులకు అండగా నిలబడుతామని చెబుతూ గ్రామాల్లో ముద్దులు పెట్టుకుంటూ తిరిగారు. గెలిచిన తర్వాత సబ్ ప్లాన్ గురించి మాట్లాడరు.. సబ్ ప్లాన్ నిధుల గురించి మాట్లాడరు. వారి అభివృద్ధి కోసం ఆ నిధులు ఎందుకు ఖర్చు చేయడం లేదు. ముఖ్యమంత్రి గారికి చిత్తశుద్ధి లేదు. దళిత, బహుజనుల కోసం మొదటి నుంచి నిలబడిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాత్రమే. మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గారు చేసిన త్యాగాలు ఈ రాష్ట్ర ప్రజలు గుర్తించే విధంగా ఒక చక్కటి నిర్మాణం చేపట్టాలని ఆయన భావించారు. అందుకోసం రూ.కోటి విరాళం ఇచ్చారు.

### * కళ్ల ముందు పంట నష్టం కనిపిస్తున్నా పరిహారం ఇవ్వరు

రైతుల కోసం ఈ సభ ఏర్పాటు చేశాం. అకాల వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నోటి దాక వచ్చిన పంట నష్టపోయారు. ఈ ప్రభుత్వం ఎందుకు వారికి సహకరించదు. మీరు ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు దేని కోసం. రాష్ట్రవ్యాప్తంగా 10 వేల రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అవి ఎవరికి ఉపయోగపడుతున్నాయి. మూడు రంగులు పులమడానికి, మీ కాంట్రాక్టర్ల కోసమే వాటిని కట్టారు. రైతుల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించడం లేదు. పంట నష్టంపై సర్వేలు చేయడం లేదు. ప్రతి గింజ కొంటామన్న ముఖ్యమంత్రి ఏమయ్యాడు. దేశంలో 70 శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. మన రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలుతోంది. దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉండమే అందుకు నిదర్శనం. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్నాం. దీని కోసమేనా మీ పరిపాలన? దీని కోసమేనా ఇన్ని లక్షల కోట్లు అప్పులు చేస్తుంది?



### * పెన్షన్ ఇస్తూ రూ.200 కమిషన్ + చెత్త పన్ను

పంట చేతికి వస్తుందన్న సమయంలో నష్టం జరిగితే రైతుల్ని పట్టించుకోకుండా పగ సాధిస్తున్నారు. ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రానికి తెస్తేనే కొంటామని అధికారులు చెబుతున్నారు. అష్టకష్టాలు పడి అక్కడికి తీసుకువెళ్తే ఈ క్రాఫ్ లో నమోదు కాలేదని చెప్పి వెనక్కి పంపుతున్నారు. గుంటూరు జిల్లావ్యాప్తంగా అకాల వర్షాలకు పంటలు తడిసిపోతే ఆరు రోజుల తర్వాత అధికారులు చీకట్లో వచ్చి ఫోటోలు తీసుకువెళ్లారు. పరిహారం విషయంలోనూ పక్షపాతం. కొంతమందికే ఇస్తున్నారు. మిగిలిన రైతుల్ని అసలు లెక్కలోకి తీసుకోవడం లేదు. జొన్నల కొనుగోళ్లలో ఏ స్థాయిలో అవినీతి జరిగిందో జిల్లా మొత్తం తెలుసు. ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కలెక్టరేట్ కి వెళ్లి పోరాటం చేద్దాం. రైతు భరోసా కేంద్రంలో పేరు నమోదుకు రైతుల నుంచి రూ. 3 వేల లంచం

కొనసాగింపు 2వ పేజీలో...

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 డిసెంబర్ 2021








## దెయ్యాలకే పిచ్చి పట్టేలా వైసీపీ పాలన

అడుగుతున్నారు. ఫించన్లు ఇచ్చే సమయంలో రూ.200 కమిషన్ ముందే తీసేసుకుంటున్నారు. దానికి తోడు చెత్తపన్ను రూ. 60 ముందు వసూలు చేస్తున్నారు. అసలు మీలో మానవత్వం ఉందా? కరోనా వచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉపాధి కోల్పోయి, అయిన వారిని కోల్పోయి కష్టాల్లో ఉంటే ఈ ముఖ్యమంత్రిగారు వాలంటీర్లను ఇంటికి పంపి వన్ టైమ్ సెటిల్మెంట్ అంటూ పైశాచికానందం పొందుతున్నారు. వన్ టైమ్ సెటిల్మెంట్ గురించి మాట్లాడితే అరెస్టులు చేస్తారంట. చెరుకుపల్లి నుంచి మాట్లాడుతున్నాం... వచ్చి అరెస్టు చేయండి. ముఖ్యమంత్రి గారికే ధైర్యంగా బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఇంట్లో నుంచి కదలరు. ప్రతి విషయంలో ప్రకటనలకే పరిమితం అవుతారు. ఈ రోజు వన్ టైమ్ సెటిల్మెంట్ గురించి పెద్ద ప్రకటన చేశారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇళ్లకు ఇప్పుడు పట్టాలు ఇవ్వమని ఎవరు అడిగారు. అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ ప్రజల నుంచి వసూలు చేయిస్తున్నారు. గుంటూరు జిల్లా కలెక్టర్ గారు ఏదో ఘనకార్యం చేసినట్టు రూ.14 కోట్లు వసూలు చేశామని ప్రకటనలు చేస్తున్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే ఈ దోపిడి దేని కోసం. ఖజానాలో డబ్బు లేదు. సంక్షేమ పథకాలు కొనసాగించలేని పరిస్థితి. నెల నెలా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి. దాని కోసమే ఈ దోపిడి. సభకు వస్తుంటే జనసైనికులు దారి పొడుగునా ఆపి ప్రతి గుంత చూపించారు. రెండడుగుల లోతు గోతులు పడ్డాయి. అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో రోడ్డు మీద ఒక్క గంప మట్టి వేయలేదు. రూ. 13,708 కోట్లు రోడ్ల కోసం బడ్జెట్ లో ప్రవేశ పెట్టారు. నిధులు ఎక్కడికి పోయాయో తెలియదు.

*** సినిమా టిక్కెట్ల కోసమే శాసన సభ సమావేశాలు**

శాసనసభను దేని కోసం ఉపయోగించుకుంటున్నారు. మీరు మాట్లాడే భాష సమాజానికి ఉపయోగపడుతుందా? సభలో ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలపై చర్చించి సభ సజావుగా జరిగితే క్షేత్ర స్థాయిలో యంత్రాంగం కూడా సజావుగా పని చేస్తుంది. మీరు బూతులు తిట్టుకుంటుంటే వాళ్లు మాత్రం ఏం చేస్తారు. ఈ సమావేశాల్లో శ్రీ జగన్ రెడ్డి గారి ప్రభుత్వం అత్యధిక సమయం చర్చకు కేటాయించిన అంశం సినిమా టిక్కెట్లు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అవమాన పరిచారు. వారిని రాష్ట్ర వ్యాప్తంగా నడిపించే స్థితికి తెచ్చారు. రైతులు, మహిళలు రాజధాని కోసం త్యాగాలు చేసి భూములు ఇచ్చారు. అమరావతికి 5 కిలోమీటర్ల దూరంలో ఇల్లు కట్టుకుని ఇక్కడే ఉంటానని చెప్పిన ముఖ్యమంత్రి గారు, వారిని పిలిపించి పది నిమిషాలు మాట్లాడలేరా?

*** డ్వాక్రా మహిళల నుంచి రూ.2వేల కోట్లు లాగేశారు**

తడిచిన ధాన్యాన్ని ఎంతకు కొంటారో చెప్పమని అడుగుతున్నారు. ఇప్పటి వరకు నష్టపోయిన పంటపై సర్వేలు లేవు. గుంటూరు జిల్లా రైతాంగం కోసం జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తాం. ప్రతి గింజా కొనే వరకు అండగా ఉంటాం. విత్తు విత్తిన దగ్గర నుంచి మార్కెట్ కి చేరే వరకు రైతుకి తోడుంటామన్నారు. వేల కోట్లు ఖర్చు చేశారు. రైతులకు న్యాయం చేయలేకపోతున్నారు. రోడ్లు వేయకుండా దుర్మార్గంగా హింసిస్తున్నారు. జనసేన పార్టీని గెలిపించిన పాపానికి పెసర్లంక గ్రామానికి రక్షిత మంచినీటి పథకం కూడా నిలిపివేశారు. గ్రామ పంచాయితీల నిధులు దోచేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచ్ లకు అందలేదు. గెలిచిన తర్వాత లైట్లు వేయాలంటే సొంత డబ్బులతో కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి. డ్వాక్రా మహిళా సంఘాల నుంచి రూ.2 వేల కోట్లు లాగేసుకున్నారు. గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలకు కూడా నీరివ్వడం లేదు. చెరుకుపల్లి ప్రజలకు రక్షిత మంచినీటి పథకాలు లేవు. కేంద్రం నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు తెచ్చుకోలేకపోతున్నారు. ఏ మాత్రం పాలన చేయలేని, ఆలోచన లేని ముఖ్యమంత్రి. సమాజం కోసం స్పందించలేని వ్యక్తి. మీకు ఆ పదవి దేనికి. ఇంటి నుంచి బయటకు వచ్చే ఆలోచన లేదు. వర్క్ ఫ్రమ్ హోమ్ అని అందుకే అన్నాం. సొంత జిల్లాలో వరదలు వచ్చి 72 మంది చనిపోతే 16 రోజులకుగాని వెళ్లి పరామర్శించే తీరిక దొరకలేదు.

*** వైసీపీది ఆధునిక జమిందారీ పాలన**

ప్రభుత్వ ఉద్యోగులను పీఆర్సీ ఇవ్వకుండా రోడ్డు మీదకు తెచ్చారు. పోలీసులకు టీఏలు, డీఏలు ఇవ్వలేని పరిస్థితి. ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బ తీస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. ఇప్పుడు ఏమైపోయారు. మన ఎమ్మెల్యేతో కలిపి 152 మందిని పెట్టుకుని ఏం పరిపాలన అందిస్తున్నారు. ఇసుక దోపిడి, లిక్కర్ అమ్మకాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు, కబ్జాలు, ఎస్సీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు. ప్రస్తుతం ఓ కొత్త తరహా రాజకీయ వ్యవస్థలో ఆధునిక జమిందార్ల తరహాలో పాలన సాగుతోంది. నాయకులు గీత గీసుకుని ఇది నా రాజ్యం అన్న చందంగా పని చేస్తున్నారు. ప్రజాస్వామ్యం ఏమైపోయింది రాష్ట్రంలో చెరుకుపల్లి వేదిక మీద నుంచి చెబుతున్నా వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఖచ్చితంగా వైసీపీని తరిమికొడతారు. ఈ ప్రభుత్వ పాలన ఎక్కడ చూసినా అవినీతితో నిండిపోయింది. మీరు తప్పుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ పరిపాలన మారాల్సిందే.. జనసేన పార్టీ అధికారంలోకి రావాల్సిందే.. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాల్సిందే. నిజాయతీతో కూడిన రాజకీయం కోసం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మనందరినీ ముందుకు తీసుకువెళ్తున్నారు. పోస్టర్లు, సోషల్ మీడియాలో కాదు మనం పని చేయాల్సింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి కోసం పని చేద్దాం. జనసేన పార్టీ కోసం పని చేద్దాం. నాయకత్వం కోరుకుంటే రాదు. ప్రజల దగ్గర నుంచి రావాలి. మార్పు కోసం ధైర్యంగా ముందుకు వెళ్దాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు పెద్దన్న పాత్ర పోషించండి. అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్ళాలి. రైతులకు భరోసా కల్పించేందుకు ఈ రోజు చెరుకుపల్లిలో సభ పెట్టాం. శ్రీ జగన్ రెడ్డి గారికి చెబుతున్నాం భరోసా అంటే ప్రకటనలు కాదు బాధ్యత. శ్రీ పవన్ కళ్యాణ్ గారు నివర్ తఫాను వచ్చినప్పుడు వర్షంలోనూ రైతుల కోసం నిలబడ్డారు" అన్నారు.

*** నారా కోడూరులో ఘనస్వాగతం.. చెరుకుపల్లి వరకు భారీ ర్యాలీ**

చెరుకుపల్లి జనసేన ప్రజా సభ కోసం తెనాలి నుంచి బయలుదేరిన శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి నారా కోడూరులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. భారీ గజ మాలలు, పూల వర్షంతో ముంచెత్తారు. నారా కోడూరు ప్రధాన కూడలి జనసైనికులతో నిండిపోయింది. అక్కడి నుంచి వందలాది బైకులు, కార్లతో ర్యాలీగా చెరుకుపల్లి బయలుదేరారు. కట్టెంపూడి మీదుగా పొన్నూరు చేరుకున్నారు. పొన్నూరులో స్వాగతం పలికారు. పొన్నూరు నుంచి చేబ్రోలు, చందోలు మీదుగా ర్యాలీగా చెరుకుపల్లి చేరుకున్నారు. చెరుకుపల్లి సభలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ పెదపూడి విజయ్ కుమార్, చేనేత వికాస విభాగం చైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, కార్యక్రమాల విభాగం కన్వీనర్ శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు శ్రీ నయూబ్ కమాల్, శ్రీ వడ్రాణమ్ మార్కండేయబాబు, శ్రీ బేతపూడి విజయ శేఖర్, శ్రీ అమ్మిశెట్టి వాసు, పార్టీ నాయకులు శ్రీ మండలి దయాకర్, శ్రీమతి పార్వతీనాయుడు, శ్రీ మత్తి భాస్కరరావు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.




## కార్తీకమాసం భక్తుల కోసం నీళ్లు ఏర్పాటుచేసిన లింగోలు పండు

శతఘ్ని న్యూస్: అమలాపురం, దీపావళి మరునాటి నుండి స్త్రీలు నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో జరుపుకునే కార్తీకమాసం చివరి రోజు తెల్లవారు జామున కాలువలో చన్నీటి స్నానం చేసి భక్తితో పూజలు నిర్వహించి నీటిలో(కాలువలో) దీపాలు వదులుతారు, స్థానిక నల్ల వంతెన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం వద్ద గల పంట కాలువలో నీరు లేకపోవడంతో తెల్లవారు జామున వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగకుండ ఉండటం కోసం అమలాపురం రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ లింగోలు పండు అధ్వర్యంలో 20 డ్రమ్ములు వాటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లా రామ్మూర్తి, RDS ప్రసాద్, గంగాబత్తుల కిషోర్, DNS కుమార్, యర్రంశెట్టి సతీష్, డెక్కల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



సోమవారం, 06 డిసెంబర్ 2021


## జనసేన తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి శ్రీ శంకర్ గౌడ్ స్ఫూర్తితో గుంతలు పూడ్చివేత

శతఘ్ని న్యూస్: 4 డిసెంబర్ 2021 నాడు బైక్ కొనుక్కోవడనికి వర్ధనపేట్ మండలంకి వెళుతున్న క్రమంలో, రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటం చూసి తన హృదయం చలించిపోయి నందనం గ్రామ యువకుడు బర్ల శివ(జనసేన పార్టీ మండల అధ్యక్షుడు) జాతీయ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చివేత కార్యక్రమం చేపట్టి, రోడ్డు వేయటం జరిగింది. ఈ క్రమంలో బర్ల శివ మాట్లాడుతూ శ్రీ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ మరియు ఉప అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి శ్రీ ఆకుల సుమన్ ల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమన్నీ చేపట్టినట్టు తను తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు జె.సందీప్, బి.రాజ్ కుమార్, ఐ.దయాకర్, ఎస్.కె అజర్, వై.శ్రీకాంత్, సతీష్, రాజ్ కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగింది.











## బండారు శ్రీనివాస్ నాయకత్వంలో జనసేన పార్టీ అంచలంచలుగా ప్రజలందరి మన్ననలు పొందుతుంది

జనసేన పార్టీ జిల్లా రథసారథి కందుల దుర్గేష్ అధ్యక్షతన మారేడుమిల్లి వుడ్ పార్క్ రిసార్ట్ లో ఐదవ జిల్లా కార్యవర్గ సమావేశం బండారు శ్రీనివాస్ జనసేన ఇన్చార్జ్ కొత్తపేట నియోజకవర్గం!

ఐకమత్యమే మహాబలం! అదే జనసేనాని ఆశయం! జనసేన పార్టీని ఒక గొప్ప ఆశయంతో, ఒక లక్ష్యంతో ముందుకు తీసుకు వెళుతున్న జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, జిల్లా రథసారథి కందుల దుర్గేష్ కు అండగా మేము సైతం అంటున్న నియోజకవర్గం ఇన్చార్జులు, జిల్లా కార్యదర్శులుతో మారేడిమిల్లి వుడ్ పార్క్ రిసార్ట్ యందు ఆదివారం సాయంత్రం జిల్లా నాయకులు, కార్యవర్గంతో ప్రత్యేక సమావేశం జరిగింది.

శతఘ్ని న్యూస్: తూర్పు గోదావరి జిల్లా, జనసేన పార్టీ జిల్లా ఐదవ కార్యవర్గ సమావేశం ఆదివారం మారేడుమిల్లి వుడ్ పార్క్ లోని సమావేశపు హాలునందు తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ రథసారథి కందుల దుర్గేష్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి నియోజవర్గ ఇన్చార్జిలు, రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తన నియోజకవర్గంలో పలు సమస్యలు ఇసుక, మట్టి అక్రమ సమస్యలు, అక్రమ తవ్వకాలుమీద, ఇతర సమస్యల మీద స్పందించి మాట్లాడారు. ఈ సమావేశానికి కొత్తపేట నియోజకవర్గం నుండి, జిల్లా కార్యవర్గం జనరల్ సెక్రెటరీ తాళ్ల డేవిడ్, మరియు సెక్రెటరీ సంగీత సుభాష్, దొంగ సుబ్బారావు సెక్రెటరీ, బొక్క ఆదినారాయణ జాయింట్ సెక్రెటరీ పాల్గొని పలు అంశాలపై, జనసేన పార్టీ యొక్క ఉన్నతి, పటిష్టత కొరకు మాట్లాడారు. వీరంతా జనసేనాని పవన్ కళ్యాణ్ ఉన్నతమైన ఆశయాలకోసం, మేము సైతం ముందుకు జనసేన పార్టీ నడిపిస్తామని, అన్ని వర్గాలను, అన్ని కులాలను కలుపుకుంటూ, కుల మత బేధం లేకుండా, జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలను, ఎంతో ఆత్మీయతతో ఐకమత్యంతో కాపాడుకుంటూ ముందుకు సాగుతామని, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ నాయకత్వంలో జనసేన పార్టీ అంచలంచలుగా నియోజకవర్గములో ప్రజల అందరి మన్ననలు పొందుతుందని, ఎంతో బలోపేతమైన స్థాయికి చేరుకుందని, ఈ సందర్భంగా కార్యదర్శులు తెలియజేసారు.

## సూళ్ళూరుపేటలో జనసేన క్రియాశీలక కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: సూళ్ళూరుపేట నియోజకవర్గం, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నాయుడుపేటలో మూడు మండలాల క్రియాశీలక కార్యకర్తలతో ఆత్మీయసమావేశం జరిగింది. క్రియాశీలక కార్యకర్తలకు జనసేన 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. అధికార పార్టీ వైఫల్యాల గురించి మరియు, పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్, బాలు, మురళి, శ్రీను, సుబ్బరాజు, మహేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.












# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 06 డిసెంబర్ 2021


## ఖాదర్ బాబా వారి దర్గాను సందర్శించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలవలస యశస్వి

శతఘ్ని న్యూస్: సూఫీమహాత్మా హాజరత్ అతావుల్లా షరీఫ్ షా ఖాదర్ బాబా(చీమల పాడు బాబా) దైవైక్యం అనంతరం వారి కుమారులు డా. ఖలీలుల్లా షరీఫ్ మరియు వారి కుటుంబ సభ్యులను ఆదివారం ఉదయం బాబామెట్ట ఖాదర్ వలి దర్గా మరియు ధర్బార్ షరీఫ్ లో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాలవలస యశస్వి పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె ఖాలీల్ వారిని ఓదారుస్తూ... నిత్య అన్నదాత, సూఫీ మహానుభావులు హాజరత్ అతావుల్లా బాబా కారణ జన్ములని, వారి సేవలను, ఆశయాలను కొనసాగించడానికి భగవంతుడు ఖలీల్ బాబుకు శక్తిసామర్థ్యాలన ఇవ్వాలని కోరుకుంటూ గత మూడు రోజులగా హాజరత్ అతావుల్లా బాబా వారి పేరుమీద రోజుకు సుమారు రెండు వేల మందికి అన్నదానం చేస్తున్న ఖలీల్ బాబాను అభినందించారు. జనసేన ప్రధాన కార్యదర్శి యశస్వితో పాటు జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), కిలారి ప్రసాద్, నాయుడు, చందు పాల్గొన్నారు.



## చంద్రగిరి నియోజకవర్గంలో వరిదబాధితుల సహాయార్ధం నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: చంద్రగిరి నియోజకవర్గం, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వరదబాధితుల సహాయార్థం జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా నాయకులు పంపిన నిత్యావసర సరుకుల కిట్లను చిత్తూర్ జిల్లా అధ్యక్షులు డా. శ్రీ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో, దేవర మనోహర నేతృత్వంలో చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రాపురం మండలంలోని పలు ముంపు ప్రాంతాల అయిన రాయలచెరువు, కాలేపల్లి, చిట్టతూరు మెదలగు గ్రామాల వరద బాధితుల సహాయార్థం సుమారు 200 పైచిలుకు కుటుంబాలకు పంపిణీ చేయడం జరిగింది. అలానే నష్టపోయిన రైతులను పరామర్శించి వారి కష్టాలను తెలుసుకొని అధ్యక్షులు వారి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్ర్యమానికి రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పడగాల మురళి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తెన మధు వివిధ మండల నాయకులు దండు లక్ష్మీపతి, యువకిషోర్, వెంకట్, రాయల్ వేణు గారు, సంజీవి హరి మరియు అమర్, రాకేష్ సాయిరాం లక్ష్మణ్, మంజుల, రెడ్డప్ప, ప్రతాప్, సాయి, సింగిరి ధనుష్, కిరణ్, జనార్ధన్ పాల్గొన్నారు.





## రైతు భరోసా కేంద్రానికి భూమిపూజ చేసిన జనసేన ఎంపీపీ సత్యవాణి రాము

**గ్రామాలను అభివృద్ధి పదాన నడిపిస్తున్న మలికిపురం మండల జనసేన పార్టీ మహిళా ఎంపీపీ శ్రీమతి మేడిచర్ల సత్యవాణి రాము మరియు బట్టేలంక మహిళా ఎంపీటీసీ శ్రీమతి శివజ్యోతి సుబ్రమణ్యం.**

శతఘ్ని న్యూస్: మలికిపురం మండలం, బట్టేలంక గ్రామంలో జనసేన పార్టీ చెందిన ఇరువురు వీర మహిళలు ఎంపీపీ, ఎంపీటీసీ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతు భరోసా కేంద్రానికి భూమిపూజ చేయడం జరిగింది, ఈ సందర్భంగా మలికిపురం ఎంపీపీ శ్రీమతి సత్యవాణి రాము మాట్లాడుతూ రైతులకు సంబందించి వివిధ అంశాల మీద అవగాహన కలించడం కోసం రైతు భరోసా కేంద్రం ఉపయోగించుకోవాలని అన్నారు, ప్రజల అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వంతో పని చేయించడం ప్రజా ప్రతినిధుల కనీస బాధ్యత మరియు హక్కు అని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. బట్టేలంక ఎంపీటీసీ శ్రీమతి శివజ్యోతీ సుబ్రమణ్యం మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మరియు బట్టేలంక సర్పంచ్ బోనం సీతామహాలక్ష్మీ, కత్తిమండ సర్పంచ్ ఆరేటి రంగనాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంధకారంలో ఆంధ్రా ఊటీ అరకులోయ టౌన్ షిప్ – మాదాల శ్రీరాములు



నిద్రపోతున్న అధికార యంత్రాంగం

శతఘ్ని న్యూస్: అరకు వ్యాలి మండలం పెదలబడు పంచాయితీ పరిధిలో అరకు వ్యాలి టౌన్ షిప్ లో ఏ వీధి లో చూసిన వీధి దీపాలు వెలగక పోవడం చాలా దారుణమైన పరిస్థితి రెండు సంవత్సరాలుగా వెలగని వీధి దీపాలు పట్టించుకోని అధికార యంత్రాంగం రోడ్లు మీద తిరిగే పెద్ద పెద్ద నాయకులు నిద్రపోతున్నారా...? స్థానికకంగా ఉండే MLA కి తెలుసా తెలియదా...? అధికార పార్టీ నాయకులకు వీధి దీపాలు లేవని తెలియదా..? అధికార పార్టీ నాయకులకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు మర్చిపోయిన అధికారులు నాయకులు అధికారులకు నాయకులకు అన్ని అందుబాటులో ఉంటే చాలు పేద ప్రజలు ఎన్ని ఇబ్బంధులు పడిన పర్వాలేదు అనుకుంటున్న అధికారులు ప్రజా ప్రతినిధులు రెండేళ్ళు గడుస్తుంది రోడ్డు వెడల్పు చేస్తూ ఇప్పటికి పూర్తి కానీ రోడ్డు పనులు ఇంకెన్నాళ్లు పడుతుందో తెలియదు. అరకు పర్యటనకు వచ్చే పర్యాటకులు రోడ్లు బాగులేదని తిట్టుకుంటున్నారు సంవత్సరానికి వేల కోట్లు రూపాయలు వచ్చే టూరిజం ఆదాయం ఏమౌతుంది అంత అధికార పార్టీ కనుసన్నుల్లో జరిగే రోడ్డు పనులు నత్తనడక సాగుతున్న పట్టించుకోని నాయకులు అధికారులు గత ప్రభుత్వ హయాంలో యాభై లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేసారు అప్పటినుండి వెలిగి వెలుగాని వీధి దీపాలు ఉన్నవి తీసేసారు కొత్తవి ఏర్పాటు చేయడం మర్చిపోయారు ఆంధ్ర ఊటీ అరకులోయలో రోడ్లు బాగాలేదని కనీస సదుపాయాలకు కరువైందని తిట్టని పర్యటకులు లేరు ఇప్పటికైన నాయకులు అధికారులు స్పందించి అరకు వ్యాలి టౌన్ షిప్ లో విధి దీపాలు వెలిగేలా చూడాలి నత్తనడకగా రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జనసేనపార్టీ నాయకుడు మాదాల శ్రీరాములు ఈ సందర్భముగా డిమాండ్ చేశారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
సోమవారం, 06 డిసెంబర్ 2021




## మంత్రి అనిల్ అసమర్ధత కారణంగా ప్రపంచవ్యాప్తంగా భారతదేశం పరువు గంగలో కలిసింది

**-నీటి ప్రాజెక్టుల వైఫల్యాల గురించి ఏడాది కాలంగా మొత్తుకుంటున్నా ప్రభుత్వంలో చలనం ఏది?**

**-రాష్ట్ర జలగండంగా మారిన అనిల్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ నెల్లూరు సిటీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ లో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఆంధ్రప్రదేశ్ లో అధ్వానంగా తయారైన ఇరిగేషన్ వ్యవస్థ గురించి ప్రస్తావించి ఇటీవల కట్ట తెగిపోయిన కడప జిల్లాలోని అన్నమయ్య డ్యామ్ గురించి ప్రస్తావించడం జరిగిందన్నారు. ఈ అంశం భారత్ లో నీటి ప్రాజెక్టుల నిర్వహణపై ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ఒక రాష్ట్ర ప్రభుత్వం తప్పుల కారణంగా మన దేశం పరువు పోయిందని వ్యాఖ్యానించడం జరిగిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా ఇంతటి ఘోర అవమానం మన రాష్ట్రానికి జరిగితే సిగ్గుతో తల్లడిల్లి తక్షణం రాజీనామా చేయాల్సిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అసలు ఏమాత్రం ఇంగితం లేకుండా వ్యంగ్యంగా ప్రెస్ మీట్ పెట్టి కేంద్ర మంత్రి షెకావత్ ని విమర్శించడం సిగ్గుమాలిన విషయమన్నారు. గతేడాది నవంబర్ 29న కడప జిల్లాలోని అన్నమయ్య డ్యామ్ గేటు పడక అందులోని నీరు మొత్తం సోమశిలకి చేరి ఇక్కడ నాలుగున్నర లక్షల క్యూసెక్కుల నీరు సోమశిల నుండి పెన్నాకు వదిలిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ సందర్భంలో నెల్లూరు జిల్లా సోమశిల ప్రాజెక్ట్ నుండి ముందస్తుగా ఎందుకు నీటి విడుదల చేయలేకపోయారో, అక్కడ రిపేర్లు జరగకుండా ఉన్న పరిస్థితిని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబుకి జనసేన పార్టీ తరఫున నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. అదే సందర్భంలో నెల్లూరు విచ్చేసిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన నుండి ఆ నివేదిక అందుకుని సోమశిల జలాశయం, అన్నమయ్య ప్రాజెక్ట్ అంశం మరియు ఇతర ప్రాజెక్టుల లోపాలను మీడియా ముఖంగా మాట్లాడడం జరిగిందన్నారు. అంటే ఏడాది కాలంగా ఇక్కడ నీటి ప్రాజెక్టుల్లో లోపాలు ఉంటే వాటికీ నిధులు కేటాయించి సరిచేయకుండా కాలయాపన చేసి ఈ రోజు వందలాది మంది ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమయ్యారన్నారు. ఇంతటి ఘోరానికి కారణమైన మంత్రి అనిల్ ఏమాత్రం పశ్చాతాపం అనేదే లేకుండా 140 ఏళ్ళలో ఇంతటి వరద ఎప్పుడూ రాలేదు అంటూ వ్యంగంగా మాట్లాడడం చూస్తుంటే బాధాకరంగా ఉందన్నారు. గత 10, 15 ఏళ్ళలో ఎప్పుడూ ఇంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదు కాలేదా, నదులకు వరదలు రాలేదా మీడియా మిత్రులు గుండెల మీద చేయి చేసుకుని ప్రశ్నించుకోవాలని కోరారు. ఇప్పుడు పెన్నా నది కారణంగా ఏర్పడిన వరద కేవలం మంత్రి అనిల్ బాధ్యతారాహిత్యం కారణంగానే అని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లను నవంబర్ 17 నాటికే ఎత్తాలని, కానీ దిగువన మంత్రి పెద్దిరెడ్డి, మంత్రి అనిల్ ల బినామీ ఇసుక లారీల కోసం ఎత్తలేదని, 100 లారీల ద్వారా రోజుకి రెండున్నర కోట్ల బినామీ సంపద కోసం ఎత్తలేదని, వరద పోటు ఎక్కువయ్యే సరికి నవంబర్ 18న గేటు ఎత్తాలని చూస్తే మరమ్మత్తులు చేయని కారణంగా తెరుచుకోలేదని దానితో కట్ట తెగి ఊర్లకు ఊర్లు మునిగిపోయాయని, వందలాది మంది ప్రజలు, వేలాది పశువులు మరణించాయని తెలిపారు. ఇంతటి ఘోర విపత్తుకి కారణమైన మంత్రి అనిల్ ని రాష్ట్ర జలగండంతో పోల్చుతూ కేతంరెడ్డి వినోద్ రెడ్డి తనదైన శైలిలో మండిపడ్డారు. ఏమాత్రం నైతికత ఉన్నా ఇంతటి ఘోరానికి కారణమైన మంత్రి అనిల్, సీఎం జగన్ లు రాజీనామా చేయాలని కేతంరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, కాకు మురళి రెడ్డి, షేక్ ఆలియా, శిరీష రెడ్డి, జీవన్, హేమంత్ రాయల్, సందీప్, రవి తదితరులు పాల్గొన్నారు.




## జనసేన పార్టి బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చిన ఆకుల సుమన్

శతఘ్ని న్యూస్: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఆకుల సుమన్ అన్నారు, ఆదివారం జిల్లా కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. నిత్యావసర సరుకులు పెంపుదల, పెట్రోల్, డీజిల్, కరెంట్ పెంపుదలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు ప్రతి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై బలంగా పోరాడాలని సూచించారు, ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న 46వ డివిజన్ లో నెలకొన్న అతిపెద్ద సమస్య డంపింగ్ యార్డ్ దీని వల్ల కొన్ని వందల కుటుంబాలు తీవ్ర ఇబ్బంది ఎదురుకుంటున్నారు డంపింగ్ యార్డ్ తరలించే విదంగా జనసేన పార్టీ పక్క ప్రణాళికతో పోరాటం మొదలుపెడ్తుంది అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా, మండల మరియు గ్రామాల కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ కమిటీ సభ్యులు, ఉమ్మడి వరంగల్ యువజన విభాగం సభ్యులు మరియు విద్యార్థి విభాగం సభ్యులు పాల్గొన్నారు.




## మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్న భవానీ రవికుమార్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి. భవానీ రవికుమార్ మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు.

యాక్సిడెంటులో కాలు కోల్పోయిన వ్యక్తికి రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ పరుచూరి భవానీ రవికుమార్ ఆర్థికసాయం.


ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన దాసరి అనీల్ అనే వ్యక్తి 5 నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక కాలును కోల్పోయాడు.

కనీసం సొంత ఇల్లు కూడా లేక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ వివరాలు స్థానిక జనసేన పార్టీ కార్యకర్త అజయ్, సత్యల ద్వారా విషయాన్ని తెలుసుకున్న భవానీ రవికుమార్ ఆమిద్యాలా గ్రామంలో ఉరవకొండ జనసైనికులతో కలసి బాధితున్ని పరామర్శించి తక్షణ ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను వారికి ఇచ్చి, ప్రతి నెలా 10 వేల రూపాయలు అలా సంవత్సరం పాటూ అందిస్తామని హామి ఇచ్చారు. అలాగే ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబానికి చాలా రోజులుగా నిత్యావసర సరుకులను అందిస్తున్నారు. జనసేన పార్టీకి, జనసైనికులకు అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీ రాపా ధనుంజయ్, హుస్సేన్, కాలేషా మరీయూ ఉరవకొండ జనసైనికులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

సోమవారం, 06 డిసెంబర్ 2021




## BT కాలేజ్ విద్యార్థులకు మద్దతుగా జనసేన

శతఘ్ని న్యూస్: మదనపల్లి, AISF ఆధ్వర్యంలో 24 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు మదనపల్లి నియోజకవర్గం BT కాలేజ్ విద్యార్థులకు మద్దతు తెలిపిన జనసేన. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత మరియు మదనపల్లి జనసేన నాయకులు శ్రీనివాస్, రమణారెడ్డి, దారం హరి, ఆకుల శంకర, భాగ్యరాజా, రెడ్డి మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## శ్రీ రోశయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన తాడేపల్లిగూడెం జనసేన




శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు శ్రీ కోణిజేటి రోశయ్య ఆకాల మరణం చింతిస్తూ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ అధ్యర్యంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా జనసేన పట్టణ గౌరవ అధ్యక్షులు ఆడబాల నారాయణమూర్తి, పెంటపాడు మండల అధ్యక్షుడు పుల్లా బాబి, నలమంచి రాంబాబు, రాకుర్తి కిరణ్, బి.సి సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు అత్తిలి రెడ్డమ్మ, యవర్న సోమశంకర్ లోకేష్, రాజేష్.

## పాడేరులో జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణం: వంపూరు గంగులయ్య



శతఘ్ని న్యూస్: విశాఖ జిల్లా డివిజన్ కేంద్రమైన పాడేరులో జనసేన పార్టీ కార్యాలయ నిర్మాణానికి అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య ప్రారంభించారు. అరకు పాడేరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు జనసైనికులకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారు.

## భర్త చేతిలో హింసకు గురవుతున్న బాధిత మహిళకు జనసేన అండ



శతఘ్ని న్యూస్: భర్త చేతిలో చిత్ర హింసకు గురవుతున్న మహిళకు అండగా జన సైనికులు నిలబడ్డారు.

పాడేరు నియోజకవర్గం కోట్లగురువు ప్రాంతానికి చెందిన జనసేన పార్టీ వీరమహిళ భారతిని భర్త చిత్రహింసలు గురి చేయడమే కాక మరొక మహిళతో లైంగిక సంబంధం పెట్టుకున్నాడు సన్యాసపాలెం గ్రామానికికి చెందిన దిలీప్ అనే వ్యక్తి. భారతికి ఇద్దరు పిల్లలు ఉండడంతో న్యాయం కోసం జనసేన పార్టీని ఆశ్రయించడం జరిగింది. దీనికి పై బాధిత మహిళ జన సైనికులతో కలిసి హుకుంపేట మండలం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ తోడు ఉంటుందని కు ధైర్యం చెప్పడం జరిగింది. జనసైనికులు పాడేరు మండల ప్రెసిడెంట్ నందోలి మురళి క్రిష్ణ, ఘ్. మాడుగుల మండల జనసేన నాయకులు మసాడి సింహచలం, ఏక్స్ ఎంపీటీసీ పాడేరు నాయకులు అనిల్ కుమార్ లు భారతికి ధైర్యం చెప్పి, న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## నాణ్యమైన భోజనం అందించట్లేదని వార్డెన్ ను ప్రశ్నించిన ఉరవకొండ జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం అందడం లేదని విద్యార్థులు ఇచ్చిన సమాచారంతో ఉరవకొండ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వసతి గృహాలను తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులు చెప్పినట్టుగానే భోజనంలో పురుగులు ఉన్నాయి. ఇలా కనీసం వారంలో మూడు నాలుగు రోజులపాటు భోజనంలో వస్తున్నాయని, వీటిని ఎలా తినాలి అని విద్యార్థులు వాపోయారు. దీనిపై జనసేన పార్టీ నాయకులు వసతి గృహ నిర్వాహకులపై మండిపడుతూ నాణ్యమైన భోజనం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇటువంటి తప్పు మరొకసారి పునరావృతం కాకూడదని, ఒకవేళ అలా జరిగిన పక్షంలో ఉన్నతాధికారులకు కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి మీ పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రశేఖర్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా నారా కోడూరు నుంచి చెరుకుపల్లి వరకూ జనసేన శ్రేణులు చేపట్టిన భారీ ర్యాలీ







